TELANGANA RISING 2047


RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 10-8-2027 | వెల: రూ.1/-



పశ్చిమ బెంగాల్‌లో

## రాళ్ల దాడి

ఇంటర్నెట్ న్యూస్,ఆగస్టు9
పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది.




బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా

## పెరిగిన గిరాకీ

ఇంటర్నెట్ న్యూస్,ఆగస్టు9
భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంత మయ్యాయి.

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పరామర్శ

- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

## రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత



హైదరాబాద్,ఆగస్టు9,
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



ఘనంగా లాల్ దర్వాజా

# బోనాలు

- ఘనంగా భాగ్యనగరంలో ఆషాఢ మాస బోనాలు
- లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలతో నగరంలో ప్రత్యేక శోభ

## ప్రభుత్వం తరుపున అమ్మవారికి వస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ

హైదరాబాద్,ఆగస్టు9
భాగ్యనగరంలో ఆషాఢ మాస బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఓల్డ్ సిటీ, లాల్ దర్వాజా బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలతో నగరంలో ప్రత్యేక శోభ నెలకొంది. సింహవాహిని అమ్మవారి 118వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాలు ఆదివారం నాడు నిర్వహిస్తున్నారు. బోనాల జాతరతో అమ్మవారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం తరుపున అమ్మవారికి తొలి బోనం సమర్పించారు.ప్రభుత్వం తరుపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ అమ్మవారికి వస్త్రాలు సమర్పించనున్నారు. రాత్రి 10.30 వరకు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం, చీర, సారె సమర్పించనున్నారు. సాయంత్రం సింహవాహిని అమ్మవారి శాంతి కల్యాణం నిర్వహించనున్నారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాలతో లాల్ దర్వాజ మార్మోగుతోంది. అమ్మవారిని దర్శనానికి 5లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా చేస్తున్నారు. 2,500 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాలతో భారీ బందోబస్తు నిర్వహించారు. రంగం భవిష్యవాణి, పోతురాజుల విన్యాసాలు, భవానీ రథయాత్ర నిర్వహించనున్నారు. ఘనంగా లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారి బోనాలు చేస్తున్నారు. ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా, ఎంపీ చామల కిరణ్ కుమార్, జగ్గారెడ్డి, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ లాల్ దర్వాజ సింహ వాహిని అమ్మవారిని దర్శించుకున్నారు.

## హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య

హైదరాబాద్,ఆగస్టు9
రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.




## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

తిరుమల,ఆగస్టు9,
తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు.



నల్సార్ స్నాతకోత్సవానికి

# సీజేఐ వద్దు..

- నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్
- దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు
- నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి
- ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా



హైదరాబాద్,ఆగస్టు9,
హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్‌లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతి పాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీ లో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22 న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం.




ప్రపంచ

## అథ్లెటిక్స్‌లో చరిత్ర

హైదరాబాద్,ఆగస్టు9,
ప్రపంచ అండర్-20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ బసంత్ కుమార్ మేఘ్వాల్ చారిత్రక ప్రదర్శనతో మెరిశాడు. పురుషుల హైజంప్ ఈవెంట్‌లో 2.21 మీటర్ల ఎత్తును అధిగమించిన బసంత్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ విభాగంలో పతకం సాధించిన తొలి భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించాడు.ఈ పోటీలో 19 ఏళ్ల బసంత్ కుమార్‌తో పాటు అల్జీరియాకు చెందిన యూనెస్ అయాచి, బ్రిటన్‌కు చెందిన ఓటిస్ పూల్ కూడా 2.21 మీటర్ల ఎత్తును విజయవంతంగా క్లియర్ చేశారు. ఆ తదుపరి ప్రయత్నంలో 2.24 మీటర్ల ఎత్తును అధిగమించడంలో ముగ్గురూ విఫలం కావడంతో, 'కౌంట్‌బ్యాక్' నిబంధన ఆధారంగా విజేతలను నిర్ణయించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా

# తెలంగాణ పోలీస్..

- పోర్టల్‌ను ఆవిష్కరించిన డీజీపీ సీవీ ఆనంద్
- ఆర్థిక సాయం, ఉద్యోగాలు, ప్లాట్ల సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశం
- వరంగల్‌లో 28 మంది అమరవీరుల కుటుంబాలతో డీజీపీ భేటీ
- పోర్టల్‌ను యాక్సెస్ చేసేందుకు క్యూఆర్ కోడ్ కార్డుల జారీ



హైదరాబాద్,ఆగస్టు9,
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం 'టీజీ-వీర్' పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ఆదివారం ప్రారంభించారు.ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబాలు తమకు అందాల్సిన ఆర్థిక సాయం, కారుణ్య నియామకాలు, నివేశన స్థలాల కేటాయింపు సహా ఇతర ప్రయోజనాలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అమరవీరుడి సర్వీసు వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఒకేచోట లభ్యమవుతాయి. యూనిట్, రాష్ట్ర స్థాయిల్లోని ఉన్నతాధికారులు ఈ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు.జిల్లాల పర్యటనలో భాగంగా రెండో రోజు వరంగల్‌కు చేరుకున్న డీజీపీ సీవీ ఆనంద్.. మావోయిస్టుల పోరాటంలో అసువులు బాసిన 28 మంది పోలీసు కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా 'టీజీ-వీర్' పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సాయం, పెన్షన్ వంటి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పలు కుటుంబాలు డీజీపీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# సింహవాహిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండ సురేఖ



**హైదరాబాద్,అన్వేషనేత్రం :**

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో సహచర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించరు. అమ్మవారి దీవెనలు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,రాష్ట్రం మరింత అభివృద్ధి,సుభిక్షాలతో ముందుకు సాగాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.



# అంజయ్య మృతదేహానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**హైదరాబాద్ అన్వేషనేత్రం :**

నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన తిరుగుడు అంజయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన అతని పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన నివాళులర్పించారు.

# చిరు వ్యాపారుల సమస్యలను తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ అన్వేషనేత్రం :**

నిత్యం సామాన్యుడి జీవితాన్ని చదివే నాయకుడు.. ప్రతి మనిషి కష్టాన్ని అర్థం చేసుకునే సేవకుడు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఆదివారం నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో మొక్కజొన్న కంకులు విక్రయిస్తున్న మహిళను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే...ఈ సందర్భంగా ఆమెతో కొద్దిసేపు ముచ్చటిస్తూ,కుటుంబ పరిస్థితులు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల మధ్యే ఉంటూ..వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ..సామాన్యుల సమస్యలను స్వయంగా వింటూ వారికి మరింత చేరువవుగా అందుబాటులో ఉంటాడు ఎమ్మెల్యే అనే ప్రజల నమ్మకాన్ని ప్రతి సందర్భంలోనూ చాటుతూనే ఉన్న వ్యక్తి ప్రజల మనిషి వేముల వీరేశం.





# ఘనంగా మహంకాళి బోనాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రోహిత్**

**కుంభంతో ఎమ్మెల్యే రోహిత్‌కు ఘన స్వాగతం.. మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**భక్తిశ్రద్ధలతో రామాయంపేట మహంకాళి బోనాలు.. రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్**

**రామాయంపేటలో ఆధ్యాత్మిక శోభ.. మహంకాళి అమ్మవారి బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్**

**హైదరాబాద్,అన్వేషనేత్రం :**

రామాయంపేట పట్టణంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా మహంకాళి టెంపుల్ పండితులు, ఆలయ నిర్వహకులు కుంభంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.బోనాల ఉత్సవాల్లో భాగంగా రామాయంపేట పట్టణంలోని వివిధ దేవాలయాలను ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఫలహారం బండి, రథయాత్ర కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పండితులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల సందర్భంగా రామాయంపేట పట్టణమంతా భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది.శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రామాయంపేట పట్టణంలో వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మహంకాళి టెంపుల్ పండితులు, ఆలయ నిర్వహకులు సంప్రదాయబద్ధంగా కుంభంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు.తదుపరి రామాయంపేట పట్టణంలోని పలు దేవాలయాలను ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి, రథయాత్ర కార్యక్రమాల్లో పాల్గొని భక్తులు, స్థానికులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు.బోనాల పండుగ నేపథ్యంలో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రామాయంపేట పట్టణంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బోనాల సందర్భంగా పట్టణంలోని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఆలయ పండితులు,నిర్వహకులు కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రామాయంపేట పట్టణంలోని వివిధ దేవాలయాలను కూడా ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి,రథయాత్ర కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొనడంతో భక్తులు,స్థానిక నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. బోనాల సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధులు భక్తులతో కిక్కిరిశాయి.శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగతో రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బోనాల ఉత్సవాల సందర్భంగా మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు, బోనాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మహంకాళి టెంపుల్ పండితులు,ఆలయ నిర్వహకులు కుంభంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రామాయంపేట పట్టణంలోని వివిధ దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి,రథయాత్రలో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సవాల సందడిలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ పండితులు, నిర్వహకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.బోనాల వేడుకలతో రామాయంపేట పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# టిడిపి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం

**హైదరాబాద్, అన్వేషనేత్రం :**

తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం నేరేడుచర్ల మండల కేంద్రంలో నిర్వహించగా నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మేళ్లచెరువు మఠంపల్లి హుజూర్ నగర్ గరిడేపల్లి నేరేడుచర్ల పాలకవీడు మండలాల పార్టీ సీనియర్ కార్యకర్తలు హాజరు కాగా కార్యకర్తలకు పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, నెల్లూరు దుర్గా ప్రసాద్ ఫోన్ ద్వారా సందేశం ఇస్తూ పార్టీ అధికారంలో లేకున్నా ఇన్నాళ్లు అభిమానంతో జెండా మోస్తూ కాపాడుతున్న మీ అందరి వల్లనే పార్టీ మనుగడలో ఉందని తెలుగుదేశం పార్టీని బదనాం చేసి కొందరు పబ్బం గడుపుకున్నారని రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీ కలిసి వచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని కష్టకాలంలో పని చేసిన మీ లాంటి వారికి తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు.ఇట్టి సమావేశ సభాధ్యక్షులుగా పొనుగోటి జంగారావు వహించగా మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య



మాట్లాడుతూ నేడు ఏర్పాటు చేసిన ఈ సమావేశం రాష్ట్ర పార్టీ సూచనల మేరకే జరుపుకుంటున్నామని త్వరలోనే అన్ని గ్రామాల మండల కమిటీలను ప్రకటిస్తామని పార్టీ ఆదేశించే ప్రతి పిలుపునకు సిద్ధంగా ఉండాలని చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు దృష్టి పెట్టారని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలు పనితీరు పట్ల ప్రజల విశ్వాసం కోల్పోయారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరహాలో తెలంగాణలో కూడా రాబోయేది కూటమి ప్రభుత్వమేనని పార్టీ కార్యకర్తలను అందుకే చైతన్య పరుస్తున్నారని తెలిపారు.ఇట్టి సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని



నాయకులు షేక్ అలీ నేలపట్ల అంజయ్య గౌడ్ పాతకోటి లింగారెడ్డి బొమ్మకంటి బ్రహ్మయ్య రావి రాల లింగయ్య తిరుమలగిరి గోవిందు మహిళా నాయకురాలు గోళ్ళ వరలక్ష్మి తిరుమల గిరి తిరుమలి పుల్లయ్య చౌదరి చందమల్ల వెంకన్న పచ్చిపాల వెంకన్న యాదవ్ దశరథ చౌదరి ఈశ్వర్ యడవల్లి వెంకటకృష్ణ కర్నె నాగిరెడ్డి యల్లభోయిన వెంకన్న యాదవ్ అమరబోయిన మల్లయ్య షేక్ డాక్టర్ యాదవ్ సీతారాం రెడ్డి సామ సైదులు నాగేష్ యడవల్లి సైదులు కాడెబోయిన వెంకన్న యాదవ్ పగిడి జానకిరామ్ తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ం

# జర్నలిస్టుల భద్రతకోసం.. జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం చేయాలి

**ఐ.జే.యు. డిమాండ్....!**

**అక్టోబర్ 2 న జాతీయ కోర్కెలదినం!**

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి**

**బెంగళూరు,అన్వేషనేత్రం ఆగస్ట్ 9:**

జర్నలిస్టుల భద్రతకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని చేయాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. బెంగళూరులో రెండురోజులపాటు జరిగిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం సాయంత్రం ముగిసింది. సమావేశానికి ఐ.జే.యు. జాతీయ అధ్యక్షుడు బల్విందర్ సింగ్ జమ్మూ అధ్యక్షత వహించారు.ఇటీవల కాలంలో జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు, చట్టపరమైన దాడులు, హింస, పెరిగిపోవడం, వార్తావనరుల గోప్యతకు అవసరమైన చట్టాలు లేకపోవడం వంటి పరిస్థితుల నేపథ్యంలో భారతదేశంలో జర్నలిస్టుల, మీడియా సంస్థల భద్రతకు ఒక ప్రత్యేక బలమైన చట్టం చేయాల్సిన అవసరం ఉందని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఆమోదించిన ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.ఐ.జే.యు. పూర్వాధ్యక్షుడు , తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ దేశంలో పత్రికా స్వేచ్ఛ నానాటికి దిగజారి పోవడంపై ఆందోళన వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగం భావప్రకటనా స్వేచ్ఛకు గట్టి హామీ ఇచ్చినప్పటికీ వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించే సమగ్ర చట్టం లేకపోవడం వల్లనే బెదిరింపులు, దాడులు పెరిగిపోతున్నాయని, కొన్ని రాష్ట్రాల్లో జర్నలిస్టుల భద్రతకు ఇప్పటికే ప్రత్యేక చట్టాలు వచ్చినప్పటికీ , అవి అవసరానికి తగినవిధంగా లేవని ఆ తీర్మానం





పేర్కొన్నది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార పౌరసంబంధాల బడ్జెట్ ను, వివిధ శాఖలు జారీచేసే ప్రకటనలను అనుకూల ప్రచారం కోసం ఆయుధాలుగా వినియోగించడాన్ని ఆ తీర్మానం ఖండించింది. 1955, 1958 సంవత్సరాల నాటి రెండు వర్కింగు జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసిన నేపథ్యంలో వర్కింగు జర్నలిస్టులకు వృత్తి భద్రత, వేతనభద్రత , మెరుగైన పనిపరిస్తితులు కల్పించేందుకు వీలుగా ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని ఐ.జే.యు. మరో తీర్మానంలో డిమాండ్ చేసింది.వివిధ మీడియా సంస్థలలో కొనసాగుతున్న ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయో పరిమితిని 58 నుండి 60 సంవత్సరాలకు పెంచాలని ఐ.జే.యు. సమావేశం ఆమోదించిన మరో తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఐ.జే.యు. సెక్రెటరీ జనరల్ డి. సోమసుందర్ , దేశంలో మీడియా స్థితిగతులపై, గత నాలుగు నెలల్లో యూనియన్ నిర్వహించిన కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై పదిహేను రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర యూనియన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, దాదాపు ఇరవై మందికి పైగా జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. ఐ.జే.యు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్. ఎన్.సిన్హా, దేవులపల్లి అమర్, ఎం.ఎ. మాజిద్ , జాతీయ ఉపాధ్యక్షులు అమర్ మోహన్ ప్రసాద్, వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శులు డి.ఎస్.ఆర్. సుభాష్, పి.భాస్కర్ రెడ్డి, నరేంద్ర భరద్వాజ్ , కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎం.జానకీ మోహన్, ప్రధాన కార్యదర్శి అంజన్ కుమార్ తదితరులు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 వ తేదీన "జర్నలిస్ట్ డిమాండ్స్ డే" ను దేశవ్యాప్తంగా పాటించాలని ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సమావేశం పిలుపు ఇచ్చింది.

నవంబర్ 16 వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వీర్యమైపోయిన ప్రస్తుత పరిస్థితులపై దేశవ్యాప్త చర్చను లేవనెత్తాలని, సమస్యపై అవగాహన పెంచేందుకు , పటిష్టమైన మీడియా కౌన్సిల్ అవసరాన్ని వివరిస్తూ ప్రచారాందోళనా కార్యక్రమాన్ని చేపట్టాలని, జర్నలిస్టులను, పౌర సమాజ ప్రముఖులను, ప్రజాప్రతినిధులను, న్యాయ నిపుణులను, విద్యావేత్తలను భాగస్వాములను చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు జరపాలని ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ సమావేశం పిలుపు ఇచ్చింది.అక్టోబర్ ఆఖరు వారంలో మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సును హైదరాబాద్ లో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.జాతీయ కార్యవర్గ సమావేశాల ముగింపులో "కర్ణాటక రాజ్య ప్రశస్తి" పురస్కారాల ప్రదానకార్యక్రమాన్ని ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ సమాజంలోని విభిన్న జీవన రంగాలకు చెందిన ప్రముఖులకు ప్రకటించిన "రాజ్య ప్రశస్తి" పురస్కారాలను ఐ.జే.యు. జాతీయ నాయకుల చేతులమీదుగా ప్రదానం చేశారు.

## వేములపల్లిలో ఘనంగా

# శ్రీ కనకదుర్గమ్మ ఆషాడ బోనాలు







**వేములపల్లి అన్వేషనేత్రం**

వేములపల్లి మండల కేంద్రంలోని శ్రీ చక్ర కనకదుర్గ మల్లేశ్వర దేవాలయంలో ఆషాడ బోనాల జాతర వేడుకలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ ధర్మకర్త బద్దం సరితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామ దేవతలకు పూజా కార్యక్రమాలతో మొదలై ఆషాడ బోనాల ఘనంగా అమ్మవారికి సమర్పించడం జరిగింది.గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుటుంబ సమేతంగా పాల్గొని గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్,దైద ప్రేమ్ కుమార్,పగడాల చందు,విష్ణు,మధు,వీరస్వామి,నిమ్మనగోటి మహేష్ ఇరుగుదిండ్ల నరేష్,కంకణాల కుమార్ రమేష్, వెంకటమ్మ,కొల రవి,సతీష్ శివ మధు మహేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా లయన్స్ క్లబ్ సేవలు

**శాలిగౌరారం ఆగస్టు 9(అన్వేషనేత్రం):**

పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం లయన్స్ క్లబ్ సేవలు విస్తృతంగా అందిచడం లో విశేష కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డెంకల సత్యనారాయణ అన్నారు. శాలిగౌరారం మండలం గురజాల గ్రామం లో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ ఆసుపత్రి సహకారం తో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆదివారం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఎర్ర రోజా-సుధాకర్ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం కీర్తిశేషులు ఎర్ర యాదయ్య-వెంకటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిభిరం లో రోగులకు చుక్కల మందులు,కంటి అద్దాలను ఉంచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరం లో 110 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి 50 మందికి ఉచితంగా అద్దాలు అందజేశారు. 38 మందిని ఆపరేషన్లకు గుర్తించగా 15 మందిని ఆపరేషన్ కోసం సూర్యాపేట కు ప్రత్యేక బస్సులో తరలించారు.బీపి, షుగర్ పరీక్షలను నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో సర్పంచ్, ప్రోగ్రాం ఛైర్మెన్ ఎర్ర రోజా -సుధాకర్, ఉపసర్పంచ్ ముత్యాల ఉపేందర్,క్లబ్ అధ్యక్షులు నిమ్మల ఆంజనేయులు, కోశాధికారి మురారిశెట్టి కరుణాకర్, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్, డీసి మెంబర్ బుడిగె శ్రీనివాసులు,జిల్లా డిప్యుటీ జీఎస్టీ కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ సభ్యులు మారోజు వెంకటాచారి, కందుకూరి భీష్మాచారి, వడ్లకొండ బిక్షం, దునక వెంకన్న,మాజీ సర్పంచ్ ననుబోతు అంజయ్య,కంటి వైద్య టెక్నీషియన్స్ చామంతి, ఇందిర,వార్డు మెంబర్లు కోక రేణుక-రవి, కోక లింగయ్య, వెంపటి సైదులు, నిమ్మనగోటి వేణు, కోక చంద్రశేఖర్, వెల్మకంటి యాదయ్య,పనికెర దివ్య-సైదులు,వెల్మకంటి రామనర్సమ్మ, వెల్మకంటి శంకరయ్య, ఆర్ ఎంపీ డాక్టర్లు అశోక్, తోగిటి నర్సింహాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.




# చదువుతో ఎదగాలి.. ఐక్యతతో బలపడాలి: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**హైదరాబాద్ / పవర్ దినపత్రిక:**

?బైండ్ల సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ బైండ్ల ఉద్యోగుల సంఘం విజన్ మీట్--2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె ఈ మేరకు మాట్లాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన తాను పార్లమెంట్ వరకు చేరడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులే కారణమని డా. కడియం కావ్య తెలిపారు.

?కులవృత్తి ద్వారా ఆదాయం వస్తోందనే కారణంతో పిల్లల చదువును మధ్యలోనే నిలిపివేయవద్దని, ఉన్నత విద్య, వృత్తి విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. ఆడపిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తూ, పిల్లలను ఉన్నతంగా చదివించి జీవితంలో స్థిరపడేలా సహకరించాలన్నారు.

?బైండ్ల భవన్‌కు రూ.2 కోట్ల నిధులు:

బైండ్ల భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి కోరినట్లు ఎంపీ తెలిపారు. తొలి విడతగా సుమారు రూ.2 కోట్ల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని, త్వరలోనే దీనిపై ప్రభుత్వం నుంచి జీవో వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

?బీఈఏటీని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బైండ్ల ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువతను సంఘంలో భాగస్వాములను చేయాలని డా. కడియం కావ్య కోరారు. గ్రూపులు, విభేదాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సూచిస్తూ, సోషల్ మీడియా ద్వారా సంఘం కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేసి సభ్యత్వాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'పే బ్యాక్ టు సొసైటీ' స్ఫూర్తిని అలవర్చుకుని సమాజానికి తిరిగి సేవ చేయాలని అన్నారు. నిజాయితీ, తెలివితేటలు, ప్రజాబలమే తమ పెట్టుబడులని పేర్కొన్న ఆమె, రాజకీయ



హోదాలు ఉన్నా లేకపోయినా సమాజానికి తన సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో బీఈఏటీ అధ్యక్షుడు చినపాక స్వామి, కోశాధికారి డా. జీలకర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి జీలకర్ర రామ్‌మూర్తి, ముఖ్య సలహాదారు కడెం ధనుంజయ, సలహాదారులు డా. జీలకర్ర సోమశేఖర్, చినపాక శ్రీనివాస ప్రసాద్, ఏ. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు




**నేనావత్ దేవరన్ నాయక్ యువ నాయకులు**

**హైదరాబాద్, అన్వేషనేత్రం:5**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక యువజన సంస్థ ఇండియన్ యూత్ కాంగ్రెస్ కి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు,కార్యకర్తలకు, విద్యార్థులకు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

## దళితుల అభివృద్ధికి డా.బిఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలుకై పోరాడుదాం దళితరత్న కోండ్ర ఎల్లయ్య మాదిగ:-




వీఫ్రాూ ముఖ్య కార్యకర్తల సమావేశం ధర్మారపు ఎలెందర్ అధ్యక్షతన స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి వీఫ్రాూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కోండ్ర ఎల్లయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తమ పార్టీ మేనిఫెస్టోలో దళితుల అభివృద్ధికి ప్రతి కుటుంబానికి 12,00,000( లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసి వారిని అభివృద్ధి చేస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 3 సం.లు కావస్తున్న నేటికీ ఆ పథకం పూసే తీయడం లేదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధిక శాతం జనాభా కలిగిన దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలి వేసారని ఈ పథకం అమలుకై వీఫ్రాూ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గార్ల నాయకత్వంలో అన్ని జిల్లాల్లో జిల్లా సదస్సులు నిర్వహిస్తామని జాతి అభివృద్ధికి దళితులంతా ఒకే తాటి పైకి రావాలని సమయం ఆసన్నమైందని ఈనెల 9వ తేదీ తర్వాత వీఫ్రాూ జిల్లా సదస్సు ఏర్పాటు చేస్తున్నారని ఈ సదస్సుకు దళితులంతా తరలి రావాలని పిలుపునిస్తున్నాం.ాజ వర్గీకరణ ఫలాలు దళితులకు అందాలంటే జ.వీ రేవంత్ రెడ్డి గారు తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయక పోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ.ఎ. రాధ,వీఫ్రాూ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, గుళ్ల సమ్మయ్య, కందుకూరి వీరన్న, కోన కన్నయ్య, గుళ్ల పద్మ, భర్తపురి గీత, మారుతి మంగమ్మ, భామల్ల నీలమ్మ, దేశబోయిన రాధ, బానోతు మోతి, దండు గూడెం సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి**

నాగారం:నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని.మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుందన్నారు అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు. భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడెం కుమార్, సిఐటియు మండల కన్వీనర్ గూడపూరి వెంకటేశ్వర్లు తంగెళ్ల వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నాగారం మండల అధ్యక్షులు మల్లెపాక సోమయ్య పాల్గొన్నారు



# వట్టే జానయ్య యాదవ్ కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి






## అరెస్టు చేసి ఉంటే వెంటనే న్యాయస్థానం ముందు హాజరుపరచాలి: మేకల రాములు యాదవ్ డిమాండ్

**నల్లగొండ, ఆగష్టు 9 ( మన ప్రజాశక్తి ):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్యపై నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తివేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ యాదవ సంఘ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదవ సామాజిక వర్గం నుంచి రాజకీయంగా ఎదుగుతున్న జానయ్యను అడ్డుకునేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కొందరు నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సూర్యాపేట కేంద్రంగా ఎదుగుతున్న ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని పోలీసులు వరుసగా కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని విమర్శించారు. జానయ్య భార్యకు బెయిల్ మంజూరై బంధువుల ఇంటికి వెళ్లిన తర్వాత అక్కడికి వెళ్లి మరోసారి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులకు చట్టంపై గౌరవం ఉందా అని నిలదీశారు. బెంగళూరులో వైద్య విద్య అభ్యసిస్తున్న జానయ్య చిన్న కుమారుడిని అక్కడికి వెళ్లి అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచకుండా అతడిని ఎక్కడికి తీసుకెళ్లారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పది రోజులుగా జానయ్యతోపాటు ఆయన పెద్ద కుమారుడి ఆచూకీ కూడా తెలియడం లేదని తెలిపారు. పోలీసులు వారిని అరెస్టు చేసి ఎక్కడైనా నిర్బంధించారా, లేక వారు తమంతట తామే ఎక్కడైనా ఉన్నారా అనేది స్పష్టం చేయాలని కోరారు. అరెస్టు చేసి ఉంటే వెంటనే న్యాయస్థానం ముందు హాజరుపరచాలని డిమాండ్ చేశారు. బియ్యం మిల్లర్ల వ్యవహారంలో రూ.13 వేల కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలపై అందరినీ విచారించాల్సి ఉండగా, పెద్దలను వదిలి చిన్న మిల్లర్లను మాత్రమే వేధించడం సరికాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకుడు జానారెడ్డి ఈ వ్యవహారంలో చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం, పోలీసుల తీరుకు నిరసనగా శనివారం నుంచి వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడతామని మేకల రాములు యాదవ్ ప్రకటించారు. సమావేశంలో సమితి నాయకులు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల ఆంజనేయులు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జటంగి వెంకట నర్సయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జక్కుల రాము యాదవ్, నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేణుక యాదవ్, పురుషోత్తం యాదవ్, జటంగి సైదులు యాదవ్ పాల్గొన్నారు.

# ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ :



## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**నల్లగొండ/హైదరాబాద్ (మన ప్రజాశక్తి)**

ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్‌సిటీలోని ఉప్పుగూడ మహంకాళి అమ్మవారి ఆలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వేద అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన అనంతరం సుఖేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పుగూడ మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. గతేడాది కూడా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ అలంపల్లి నర్సింహా, ఆలయ కమిటీ ఛైర్మన్ మధుసూదన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 09 ( అన్వేషనేత్రం ):**

కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్లు తన్వీర్ హుస్సేన్, బానోత్ సైదులు సూచించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కుడకుడ రోడ్డు నందు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చున్నారు.



ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు చేయగా 42 మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నదని, వారిని రేపు ఉదయం హైదరాబాదుకు తీసుకెళ్ళి ఆపరేషన్ చేపిస్తామని అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు తెలిపారు.




ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మందడి రమాదేవి, డాక్టర్స్ సుమాన్, అనిల్, అక్షర ఫౌండేషన్ సభ్యులు బత్తుల దామోదర్ రెడ్డి, నరాల తిరుమలరెడ్డి, షేక్ నజీర్ పాషా, గడ్డం వీరబాబు, క్యాంపు ఇంచార్జి నాయిని స్టాలిన్, రమేష్, అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అన్వేషనేత్రం,ఆగస్టు 09:**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ నందు శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ...భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు,పట్టణ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్,మున్సిపాలిటీ చైర్మన్ మరియు పట్టణ నాయకులతో పాటు కలిసి హాజరై శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించి,బోనాల ఊరేగింపులో పాల్గొని, భక్తితో పూజలు చేసి నైవేద్యాలు సమర్పిచారు.















Telangana
విజయం
శత్రువులను ఆకర్షిస్తుంది.
పురోగతి
అసూయను ఆహ్వానిస్తుంది.
ఎవరూ మిమ్మల్ని
ద్వేషించకపోతే,
మీరు జీవితంలో
ఎదగడం లేదని అర్థం.
డా. మైనంపల్లి
రోహిత్
మెదక్ ఎమ్మెల్యే
యువ నాయకత్వం
ప్రజా సేవే నా ప్రాధాన్యం
తెలంగాణ గర్వం


INDIAN
YOUTH CONGRESS
FOUNDATION DAY
యువజన కాంగ్రెస్
ఆవిర్భావ దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి కొండా సురేఖ గారు


దేశానికి ఎంతోమంది గొప్ప నాయకులను
అందించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ కు
ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు
అభిమానులకు
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు..
నేనావత్ దేవరన్ నాయక్ యువ నాయకులు


శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు
ముఖ్యమంత్రి, తెలంగాణ
యూత్ కాంగ్రెస్
ఆవిర్భావ దినోత్సవం
ఆగస్టు 9
యువత కాంగ్రెస్ బలం — ప్రజాసేవే మా లక్ష్యం
శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు
జై కాంగ్రెస్
జై తెలంగాణ
శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు
శ్రీ వేముల వీరేశం గారు
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే
శ్రీ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు గారు
చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్


09
AUG
లాల్ దర్వాజా బోనాల
శుభాకాంక్షలు.
గుత్తా అమిత్ రెడ్డి,
FOLLOW@GUTHAAMITHREDDY


AUGUST
10
వరుణ యాగం
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
పులిమాల ఆంజనేయులు
KLR YOUTH-PEDDAVOORA


INDIAN
YOUTH CONGRESS
Foundation Day
ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక
యువజన సంస్థ ఇండియన్
యూత్ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న
నాయకులకు, యువకులకు, విద్యార్థులకు
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు
సిలివేరు అనిల్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు


LEADER
Dr.Palvai Venkat Reddy


ప్రజలందరికీ
ఆషాఢ మాసం
బోనాల
పండుగ
శుభాకాంక్షలు
మేడి పాపయ్య మాదిగ
MRPS జాతీయ అధ్యక్షులు


ప్రజలందరికీ
ఆషాఢ
బోనాల పండుగ
శుభాకాంక్షలు
సులుగురు శివ శంకర్
TPCC STATE GENERAL SECRETARY, SC DEPARTMENT


క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో
ఆగస్టు 10న జరిగే
జైల్ భరో
జయప్రదం చేయండి
QUIT INDIA
2026
ఆగస్టు
10
జైల్ భరో
జయప్రదం చేయండి
అందరం కలిసి జైల్ భరోకు హాజరవుదాం!
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
నాగారం మండల కమిటీ


నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తుతూ..
యువత హక్కుల కోసం పోరాడుతున్న
యువజన కాంగ్రెస్
నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులందరికీ
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
సులుగురు శివ శంకర్
TPCC STATE GENERAL SECRETARY, SC DEPARTMENT



షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు
బోనాల శుభాకాంక్షలు..
మీ... రేవంత్ రెడ్డి


బోనాల జాతర
శుభాకాంక్షలు
చింతల నిర్మల రెడ్డి MA B.Ed
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మహిళా విభాగం
Chintala Nirmala Reddy


NEWS 24
తెలుగు
Happy Birthday!
శుభాకాంక్షలు
జన్మదిన
శుభాకాంక్షలు!
కోన శ్రీనివాస్
నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
NEWS 24 తెలుగు ఛానల్


INDIAN YOUTH
CONGRESS
FOUNDATION DAY
09TH AUG
IYC
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ
దినోత్సవ శుభాకాంక్షలు.
అనుమాండ్ల తిరుపతి రెడ్డి


స్వాగతం సుస్వాగతం
మీ... గుర్రం కోటేష్


బోనాల
పండుగ
శుభాకాంక్షలు
మీ
ధర్మారపు శ్రవణ్


యం.ఆర్.పి.ఎస్. నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సదస్సుకు విచ్చేస్తున్న
యం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపయ్య గారికి
యం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న కేదాసి మోహన్ గారికి
మరియు ముఖ్య నాయకులకు
స్వాగతం-సుస్వాగతం
అందరూ ఆహ్వానితులే...
స్థలం:
సందీప్ గార్డెన్, అగర్వాల్ హాస్పిటల్ బ్యాక్‌సైడ్, నిజామాబాద్.
తేది: 10-8-2026 సోమవారం రోజున మ॥ 2-30 ని॥లకు
మేడి పాపయ్య మాదిగ
MRPS వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు
మల్లమారి సుధాకర్
నిజామాబాద్ పట్టణ అధ్యక్షులు
కేదాసి మోహన్
దళితరత్న రాష్ట్ర అధ్యక్షులు
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (యం.ఆర్.పి.ఎస్.) - నిజామాబాద్ జిల్లా



నూతనంగా SC సెల్ డిపార్ట్మెంట్ లో
పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సభ్యులకు
హృదయపూర్వక అభినందనలు
Venkatesh
J. Anand Rao
Madasu Devender
Ch.Ravi Karmika
Anitha Sanjolla
M.Vijay Kumar
Vikram bidlani
Bheem
Ashok
V. Naveen Yadav Anna
MLA, Jubilee Hills
TPCC SC CELL DEPARTMENT JUBILEE HILLS CONSTITUENCY

# నాడు కలవలేకపోయా.. నేడు కలిసి నటించా!

"విశ్వనాథ్ అండ్ సన్స్'లో సూర్యసార్‌తో కలిసి నటించడం నిజంగా నాకు అనుకోని వరమే' అంటున్నది కేరళ కస్తూరి మమితాబైజు. ప్రస్తుతం ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉన్నది ఈ అందాల భామ. ఆమె సూర్యకు జోడీగా నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ఈ నెల 14న విడుదల కానున్నది. ఈ సందర్భంగా కొచ్చీలో జరిగిన ఈ సినిమా ఈవెంట్‌లో సూర్య అభిమానిగా మారిపోయింది మమితాబైజు. 2015లో సూర్యను కలవాలని తాను ప్రయత్నించిన క్షణాలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నది. నేడు కలిసి నటించా..!'2015లో నేను 8వ తరగతి చదువుతున్నాను. అదే స్కూల్‌లో మా అన్నయ్య 11వ తరగతి చదువుతున్నాడు. ఆ ఏడాది ఏదో సినిమా ఈవెంట్‌కి కొచ్చీలోని ఓ మాల్‌కి సూర్యసార్ వచ్చారు. దాంతో మా అన్నయ్య.. తన స్నేహితులతో కలిసి సూర్య సార్‌ని చూసేందుకు కొచ్చీ వెళ్లాడు. అప్పుడు అన్నయ్యతో కలిసి నేనూ కొచ్చీ వెళ్లాలని ట్రై చేశాను. కానీ అమ్మానాన్న వెళ్లనివ్వలేదు. ఆ తర్వాత సూర్యసార్‌తో దిగిన ఫొటోలను మా అన్నయ్య నాకు చూపించాడు. వాటిని చూసి నిరాశకు లోనయ్యాను. కానీ ఇప్పుడు ఆయనతో కలిసి ఓ సినిమాలో నటించాను. ప్రస్తుతం ఆయనతో కలిసి ఇక్కడ నిలబడ్డాను. ఇది నాకొక గొప్ప గౌరవం' అంటూ భావోద్వేగానికి లోనయింది మమితాబైజు.



## ఆ ప్రాబ్లమ్ వల్లే ప్రమోషన్స్‌కి రాను..



దక్షిణాది చిత్ర పరిశ్రమలో లేడీ సూపర్‌స్టార్‌గా తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న నయనతార, తన సినిమాల ప్రమోషన్లకు దూరంగా ఉంటారనే విషయం అందరికీ తెలిసిందే. ప్రీ-రిలీజ్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలకు ఆమె హాజరుకావడం చాలా అరుదు. అయితే, తన ఈ నియమాన్ని పక్కనపెట్టి, నిన్న జరిగిన 'టాక్సిక్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఆమె హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను ఎందుకు వచ్చానో కూడా ఈ వేదికపై ఆమె స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా నయనతార మాట్లాడుతూ.. "నేను ప్రమోషనల్ ఈవెంట్లకు హాజరుకాకూడదని కాదు. నాకు ఆ పని సరిగ్గా చేతకాదు. అందుకే వాటికి దూరంగా ఉంటాను. కానీ, ఈ కార్యక్రమానికి రావడానికి హీరో యశ్ ఒక్కరే కారణం. ఆయన ఒక్క ఫోన్ కాల్ చేశారు, ఈ ఈవెంట్‌కు రావడానికి నాకు అది చాలు" అని తెలిపారు. కేవలం యశ్ కోసమే తాను ఈ కార్యక్రమానికి వచ్చానని స్పష్టం చేశారు.




## గౌరీ హెగ్డేగా టబు.. 'స్లమ్ డాగ్' నుంచి స్పెషల్ గ్లింప్స్

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనదైన శైలిలో మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల మ ంందుకు వస్తున్నారు. విజయ్ సేతుపతి హీరోగా 'స్లమ్ డాగ్ - 33 టెంపుల్ రోడ్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఓ ఇంట్రెస్టింగ్ మూవీని తెరకెక్కిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా నుంచి తాజాగా ఒక కీలక అప్‌డేట్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో సీనియర్ నటి టబు ఒక శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నట్టు ప్రకటించింది. ఈ సినిమాలో టబు 'గౌరీ హెగ్డే' అనే పాత్రను పోషిస్తున్నారు. ఆమె పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తూ, "ఆమెతో పెట్టుకోవడానికి సాహసి ంచవద్దు"అనే క్యాప్షన్‌ను జోడించారు. దీన్ని బట్టి సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండనుందో అర్థం చేసుకోవచ్చు. గౌరీ హెగ్డే పాత్రకు సంబంధించిన ఒక స్పెషల్ క్యారెక్టర్ గ్లింప్స్‌ను రేపు (ఆగస్టు 10) ఉదయం 11 గం టలకు విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

## హైదరాబాద్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ప్రీ రిలీజ్ వేడుక..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా, యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వనాథ్ ఉ సన్స్'. ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై చిత్రబృందం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమా గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్మాతలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ వేదికగా ఈ వేడుక జరగనుంది. ఈ కార్యక్రమానికి హీరో సూర్య ముఖ్య అతిథిగా హాజరుకానుండటంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. తన సినిమా ప్రమోషన్ల కోసం సూర్య హైదరాబాద్ రానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వైజాగ్‌లో ఏఏఏ మల్టీప్లెక్స్ ప్రారంభం..

### ఏషియన్ సినిమాస్‌తో కలిసి అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ వ్యాపారం
### విశాఖపట్నంలో ఏఏఏ సినిమాస్ మల్టీప్లెక్స్ ప్రారంభం

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టడం తెలిసిందే. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ సినిమాస్‌తో కలిసి ఆయన 'ఏఏఏ సినిమాస్' (అల్లు అర్జున్ ఏషియన్ సినిమాస్) పేరుతో మల్టీప్లెక్స్ లు నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఏఏఏ సినిమాస్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ స్పందిస్తూ, వైజాగ్ నగరంపై తనకున్న అభిమానాన్ని పంచుకున్నారు."ఈ అద్భుతమైన నగరానికి ఏఏఏ సినిమాస్‌ను తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది. నా హృదయంలో వైజాగ్‌కు ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇక్కడ ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది" అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సినిమా వీక్షణ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఎంతో ఇష్టపడి ఈ మల్టీప్లెక్స్‌ను తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కొత్త ప్రయాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఇప్పటికే ఏఏఏ సినిమాస్ విజయవంతంగా నడుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు విశాఖపట్నంలో కూడా తమ బ్రాంచ్‌ను విస్తరించడం ద్వారా అల్లు అర్జున్ థియేటర్ వ్యాపారంలో తనదైన ముద్ర వేస్తున్నారు.




# 'అగధ' మూవీ సందడి..

సీనియర్ నిర్మాత, దర్శకుడు, విలక్షణ చిత్రాల రూపకర్త ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో తెరకెక్కిన కొత్త చిత్రం 'అగధ'. మిస్టరీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా రేపు హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం కానుంది. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశి విశాలాక్షి బాలుసు 'అగధ' చిత్రాన్ని నిర్మించారు. 'న్యూ ఏజ్' చిత్రంగా ప్రచారమవుతున్న ఈ సినిమాలో సాయి కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గణేష్, షిజు ఏఆర్, జోవికా విజయకుమార్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. తనదైన శైలిలో వైవిధ్యమైన కథలను ఎంచుకునే ఎం.ఎస్. రాజు ఈసారి 'అగధ'తో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచుతారోనని అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరుకానున్నట్లు సమాచారం. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

